


సుబ్బలక్ష్మి హడావిడిగా ఆఫీసులో అడుగు పెట్టబోయి చీరకాళ్ళకడ్డం పడి దభీమని భోర్లుపడి, అటు ఇటు చూసి అందరు గమనించారని గ్రహించి "హి... హి...హి... నాకేం దిబ్బలు తగలలేదుగా. ఊరకే అలాపడితే ఎలా వుంటుందా అని పడ్డానంతే! హి... హి... హి" అని పారపళ్ళను బయటపెట్టి తగిలిన దెబ్బలకు లోపలే బాధ పడుతూ అన్నది.

"సుబ్బీ! ఇదేం విచిత్రమే! నిన్నలేని కదుపు ఇవాళ అంతగా కనబడుతున్నది. ఎన్నో నెల?" ఆశ్చర్యంగా బుగ్గలు నొక్కుకుంటూ అడిగింది కొలీగ్ కోమలి.

"ఇదేదో ఇన్‌స్టెంట్ కదుపులా వున్నది" కిసుక్కున నవ్వింది మరో కొలీగ్ లీల.

"నాకంత అదృష్టం కూడానా?" దీనంగా మొహం పెట్టి మనసులోనే భర్తను, భర్త చేతకాని తనాన్ని పటపటమని తిట్టుకుని అన్నది.

"ఆ అర్థం అయింది. ఏదో విషయం తెచ్చి వుంటావుకదూ! ఆ కంగారులో క్రిందపడ్డావు. తొందరగా చెప్పు లేకపోతే కదుపు వుబ్బి పగిలిపోతుంది" హడావిడి చేసింది కోమలి.

"అవును కదూ! క్రిందపడి దెబ్బలు తగిలిన బాధలో విషయం మరచిపోయాను. ఏమని చెప్పను? ఎంతని చెప్పను" ముక్కు బర్రున చీది భావురుమని శోకాలు తీస్తున్నది. అంతలో అటెండరు పరుగుపరుగున వచ్చి "అమ్మా! అమ్మా! మీరు ముక్కు చీది అలా గోడ మీద వేయకండి. అదేం జిగురో తల్లీ ఎంత కడిగినా వదలదు. ఆపీసరు నాపై ఒంటికాలిమీద లేస్తారు. అయినా ముక్కు చీదకుండా విషయం చెప్పకూడదా! ఆడలక్షణం!" అన్నారు విసుగ్గా.

అంతలో ఆఫీసులోకి అందరూ అక్కడికి చేరారు. మొత్తానికి సుబ్బలక్ష్మి ఏదో ట్రాజెడి విషయం చెప్పబోతున్నదని ముందుగానే గ్రహించారు.

"అయ్యో, అయ్యో ఎంత ఘోరం జరిగిందో విన్నారా?" అన్నది ఏడుపు ఆపి.

"ఎలా వింటాం ఇంకా చెప్పలేదుకదా! మీ ఆయన ఎవర్నైనా వుంచుకున్నాడా?" కోమల గుసగుస లాడింది సుబ్బలక్ష్మి చెవిలో.

"ఆయనకు (ఎడిట్) వుంటే నాకే పిల్లలు పుట్టేవారు కదా! విషయం ఏమిటంటే మన ఆఫీసరు లేడూ...?

"లేకేం వున్నారు? వాళ్ళావిడ నీళ్ళు పోసుకుంటే, నీకు కదుపు ఉబ్బిందా?" దీర్ఘం తీశాడు మోహన్.

"చెప్పింది వినండహే.. మన ఆఫీసరు నిన్న మొన్న ఆఫీసుకు రాలేదు కదా!"

"అందులో ఆశ్చర్యం ఏముంది? కొత్తగా పెళ్ళయినవాళ్ళు కదా! (ఎడిట్) చేసుకుంటున్నారేమో!" లీల చిలిపిగా అన్నది.

"పెళ్ళి కాని దానివి కాబట్టి నీకు అలాంటి ఆలోచన్లు రావడం సహజమే.అవ్వ, హవ్వ, నిన్న ఉదయం ఆయన వీది అరుగుమీద కూర్చుని తిక్క తిక్కగా మాట్లాడుతూ, పిచ్చి పిచ్చిగా చూస్తూ, వెర్రి వెర్రిగా నవ్వుతున్నాడట."

## సినిమా

"అయ్యయ్యో" అన్నారంతా.

"అప్పుడు ఆయన ఒంటిమీద బట్టలు లేవట" సిగ్గుతో వంకర్లు తిరిగిపోతూ మరీ చెప్పింది సుబ్బలక్ష్మి.

"అయితే వెళదాం పదండి పదండి" అన్నది లీల.

## మహర్షి

"ఎందుకు ఆయన నగ్నరూపాన్ని చూడటానికే? జడుచుకుచస్తావ్!" అన్నది కోమలి.

"చిన్న వయసులో ఎంతటి ఘోరం జరిగిపోయింది" అన్నాడొకాయన.

"నాకు ఇంక్రిమెంట్ యిస్తానని రెండు రోజుల క్రితమే చెప్పారు. నాది మరీ దిక్కుమాలిన అదృష్టం రా దేవుడోయ్! నాకు ఇంక్రిమెంట్ యిచ్చిన తరువాత ఆ పిచ్చిఏదో వస్తే ఎంత బాగుండేదిరో నాయనోయ్!" ప్యూనరు రాగం అందుకున్నది.

మరో అరగంటలో అందరూ తమ తమ వాహనాల మీద, లేనివాళ్ళు ఆటోలలోను ఆఫీసరు రంగరాజు ఇంటి ముందు వాలిపోయారు.

ఆడవాళ్ళంతా మొహాన పైట చెంగు కప్పుకుని మెల్లగా లోపలకు నడుస్తున్నారు.


"ఏమైంది మీరలా ముఖం కప్పుకున్నారు."

ఆయన ఒంటిమీద బట్టలులేవని చెప్పింది కదా మన సుబ్బలక్ష్మి అందుకే సిగ్గుతో ఆయన్ని చూడలేక..." అన్నారు ఆడవాళ్ళు.

"అది నిన్నటి విషయం. ఇవాళకాదు. ముఖం మీద ముసుగులు తీయండి" విసుక్కున్నారు మగవాళ్ళు.

భయం భయంగా బిక్కుమంటూ ఒకరి చేయి ఒకరు పట్టుకుని మెల్లగా లోపల అడుగు పెట్టారు. లోపల రంగరాజు వాలుకుర్చీలో కూర్చుని వున్నారు.

"ఇదిగో మేడంలు. ఆయన మీద మరీ జాలిపడి ముక్కులు, మూతులు చీది గోడలు నాశనం చేయకండి. తగ్గినతరువాత చూచుకునిమిమ్మల్ని డిస్‌మిస్ చేసినా చేస్తారు" అటెండరు ముందుగానే హెచ్చరిం



చాడు.

"బాబుగారూ!" మెల్లగా పలకరించిది స్వీపరు.

రంగరాజు కళ్ళు విప్పి చూసి నమస్కరించి మళ్ళీ కళ్ళు మూసుకున్నాడు.

"ఇక నా ఇంక్రిమెంట్ అంతేనా!" బావురుమన్నది స్వీపరు నోటిలోపైట చెంగు కుక్కుకుని.

"నాకు డబ్బులొచ్చే సీటు వేయిస్తానని చేతిలో చేయివేసి మరీ చెప్పారు" గోడకానుకుని దిగాలుపడిపోయాడు మోహన్.

"పులిలాంటి మనిషి పిల్లిలా అయిపోయాడు. పాపం ప్చ్..." అన్నాడొకాయన.

రంగరాజు భార్య పుట్టింటికెళ్ళింది. ఇంటిగలావిడ టెలిగ్రామ్ యిచ్చిందట.

ఎవరికి తోచినట్లు వాళ్లు సలహాలు, సాను భూతులు తెలియచేస్తున్నారు.

అంతలో ఓ పది మందిని వెంటేసుకుని రంగరాజు భార్య హడావిడిగా వచ్చింది. వచ్చీ రావడంతోనే బావరు బావురు ఏడ్చింది. నెత్తీనోరు బాదుకున్నది. లబలబ వాపోయింది. ఏం జరిగిందో ఎవరికీ అర్థంకావడంలేదు. ఆ చూపులు, అతని వాలకం, అతని చేష్టలు చూసి పిచ్చి అని తేల్చేశారు.

"కొత్తగా పెళ్ళయింది కదా! భార్య లేకపోయేటప్పటికి విరహం భరించలేక మతిభ్రమించిందేమో! లోపలకు తీసుకెళ్ళు కాస్త ప్రయత్నించు తల్లి" రంగరాజు భార్య చెవిలో గుసగుసలాడింది సుబ్బలక్ష్మి. ఆమె సిగ్గుతో మెలికలుతిరిగిపోతూ లోపలకెళ్ళింది. అయినా ఫలితం దక్కలేదు.

★ ★ ★ ★ ★

పిచ్చాసుపత్రికి ఫోను చేసి పిచ్చాడికి ట్రీట్‌మెంట్ యివ్వటానికి పిచ్చి డాక్టర్‌ని పిలిచారు. మరో గంటలో ఇంట్లో వచ్చి వాలాడు పిచ్చి డాక్టరు. ఆయన మరీ కంగ్గారు మనిషి.

"ఎవరికి పిచ్చి. పిచ్చి ఎవరికి... ఈ పిచ్చి డాక్టరు వచ్చాడు. ఇక పిచ్చిలేదు గిచ్చిలేదు. ఎవరికి?" అందర్ని హడావిడి చేసి రంగరాజును సమీపించాడు.

"చూడండి! మీ పేరేంటో?" అన్నాడు దీర్ఘం తీస్తూ.

రంగరాజు వెకిలిగా చూసి "భూతం"

"వెరిగుడ్. వెరిగుడ్. పేరు చెప్పే స్థితిలో వున్నారంటే, కంట్రోలులో వున్నారన్నమాట. పీ మిష్టర్! మీరు ఎక్కడ పని చేస్తున్నారు?" అన్నాడు డాక్టరు.

"వల్లకాటిలో" అని పకాలున నవ్వాడు రంగరాజు.

"అంటే కాటికాపరి వన్నమాట. గుడ్. బాగున్నది. మరి నేనెవరినో తెలుసా!" నవ్వుతూ అడిగాడు డాక్టరు.

"ఎందుకు తెలియదు? నువ్వు వల్లకాటిలో భూతరాజువు" నవ్వుతూ చప్పట్లు కొట్టాడు రంగరాజు.

అందరు దిగాలు పడిపోయారు. ఎందుకలా తయారయ్యాడో తెలిస్తే ట్రీట్‌మెంట్ యివ్వవచ్చు. కానీ ఏమైందో తెలియడంలేదు.

"హిప్నాటిస్ట్‌ని తీసుకొస్తే కొంతలో కొంత వరకు తెలుస్తుంది" అన్నారెవరో.

మరో గంటలో హిప్నాటిస్ట్ వచ్చాడు. అందరూ అతనివైపు ఆశగా చూస్తున్నారు.

"మీరు ఎవరు దయచేసి మాట్లాడకండి. నేను చాలా కష్టపడి ఈయన్ని ట్రాన్స్‌లోనికి తీసుకెళతాను. అప్పుడు ఆయన చేత విషయం రాబట్టి, తరువాత నేను ట్రీట్ చేస్తాను" వివరంగా అందరికీ చెప్పి రంగరాజును తనవైపు తిప్పుకోవటానికి అష్టకష్టాలు పడి ఓ అరగంట సేపు ఏవేవో సంజ్ఞలు చేసి "మీరు పూర్తిగా నా వశం అయిపోయారు. నేను చెప్పినట్లు మీరు చేస్తారు" అన్నారు.

"నేను చేయను" అన్నాడు రంగరాజు కోపంగా. అందరూ గొల్లున నవ్వారు.

ఈసారి హిప్నాటిస్ట్ మరింత కృషి చేసి, తన ప్రతిభనంతా రంగరించి, రంగరాజును ట్రాన్స్ లోనికి తీసుకెళ్ళాడు.

"రంగరాజుగారూ! అసలేం జరిగింది. ఎందుకిలా మారిపోయారో మాకుపూర్తిగా వివరిస్తారా?" అని అడిగాడతను.

"చెబుతాను. చెబుతాను. నాకు కొత్తగా పెళ్ళయింది. మూడు నెలలు నిండకముందే నా భార్య పుట్టింటికి వెళ్ళింది. ఇక నేను (ఎడిట్) భరించలేక, (ఎడిట్) తాళలేక, టైమ్ పాస్‌కాక మొన్న ఆదివారం మార్నింగ్‌షో సినిమాకువెళ్ళాను. అదీతెలుగు సినిమా." రంగరాజు భార్య గుండె దడదడలాడుతున్నది. ఆ ట్రాన్స్‌లో (ఎడిట్) సంగతులు చెబుతాడేమోనని అందరూ టెన్షన్‌గా చూస్తున్నారు.

"ఆ సినిమాలో ఓ సన్నివేశం నన్ను కుదిపివేసింది. హీరో సముద్రం ఒడ్డున హీరోయిన్‌తో నడుచుకుంటూ వెళుతుంటాడు. అంతలో అతనికి సముద్రంలో నుండి ఆర్తనాదాలు వినిపిస్తుంటాయి. అది హీరో చూస్తాడు. సముద్రంలో ఓ పర్లాంగు దూరంలో ఓ మరపడవ మీద ఒకతన్ని నలుగురు దుండగులు చంపబోతున్నారు. అంతలో మన హీరో చేతిలోనికి పెద్ద తాడు వస్తుంది. ఆ తాడు ఎక్కడిదో మనకు తెలియదు. అతను తాడు విసిరితే వెళ్ళి పడవను పట్టుకుంటుంది. హీరో పడవను ఒడ్డుకు ఈడ్చుకొస్తాడు. అలా సినిమా అంతా సాగింది. నాకు కసికసిగా అనిపించి మరో సినిమా చూశాను.

హీరోకి జాబ్ లేక పార్కులో దిగాలుగా కూర్చుని పరధ్యానంగా గడ్డి పీకుతుంటాడు. అతనిచేతికి ఓ గుర్రపు నాడా తగులుతుంది. అతను దాన్ని విసురుగా రోడ్డు మీదకు విసురుతాడు. అంతలో రోడ్డు వెంట ఓ కారు వెళుతుండగా చక్రంలో గుర్రపునాడా దిగి ఫంక్చర్ అవుతుంది. కారు ఆగిపోయింది. కారు అతను దిగి దిక్కులు చూస్తుంటాడు. ఎదురుగా పార్కులో వున్న హీరోని చూసి ఒరేయ్ క్రిష్ణ ఇక్కడున్నావే మిత్రా! అంటూ ఒకర్ని చూసి ఒకరు ఆశ్చర్యపడి, చిన్నప్పుడు చీమిడి ముక్కు సంగతి చెప్పుకుని నవ్వుకుని చాలా కాలం తరువాత కలిశామని ఇద్దరూ కారెక్కి వెళ్ళిపోతారు. ఫంక్చరయిన కారు ఎలా వెళ్ళిందో ఎంత ఆలోచించినా అర్థం కాలేదు.

మళ్ళీ మరో సినిమా చూశాను. హీరోకి సంబంధించిన ఓ ముసలాయనకు ఫ్యాక్టరీలో ప్రమాదం జరిగి కుడిచేయి తీసేశారు. ఆ సీన్ చూసి అందరూ తెగ బాధపడిపోయారు. అతని చేయిపోతే తమ చేయిపోయినంతగా బాధపడ్డారు. కానీ మరో సీనులో అతని కుడి చేతితో పనులు బాగానే చేసుకుంటున్నాడు కాని ఎడమ చేయి లేదు. మరో విషాదకరమైన సంఘటన ఏమిటంటే వలబై అయిదు రోజులలో హీరో లాంటి ఒకతను మల్టీస్టోరీడ్ బిల్డింగ్ కట్టినట్లుగా చూపించారు. సినిమా అంటే కాలక్షేపం కోసం చూసే సినిమా అయినప్పటికి మరీ యింత అతుకుల బొంతలా, చూపిస్తారా అని ఆలోచించి ఆలోచించి నాకు మతిభ్రమించింది" పూర్తిగా చెప్పేశారు రంగరాజు.

హిప్నాటిస్ట్ అనేక సజెషన్స్ యిచ్చి రంగరాజును మళ్ళీ మామూలు మనిషిని చేశాడు. అమ్మయ్య అని అందరూ ఊపిరి పీల్చుకున్నారు. ★



నటిగా నా జీవితంలో అసలు సిసలు పరీక్ష ఇప్పుడే ప్రారంభమయ్యింది. నా శక్తిసామర్థ్యాలను నిరూపించుకునే అవకాశం నాకు గత రెండేళ్ళుగా లభించలేదు. ఇంతకు మునుపు ఏవేవో పాత్రలు లభించాయి. ఇప్పుడు— రెండేళ్ళ తరువాత కూడా ప్రేక్షకులు నన్ను ఆదరించడానికి సిద్ధంగా వున్నారు. వారికి నా కృతజ్ఞతలు.

—మీనాక్షి శేషాద్రి.